బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పాలనపై పెరుగుతున్న ప్రజాగ్రహం

- కేసీఆర్ ఆనవాలు చెరపడం ఎవరితరం కాదు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నీలగిరి, ఫిబ్రవరి17 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ప్రజలకు దూరమవుతున్నదని, రోజు రోజుకు ప్రభుత్వంపై ప్రజాగ్రహం పెరుగుతున్నదని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీలోని మెడికల్ కళాశాల ఎదుట మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, వృక్షార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానన్న రేవంత్‌రెడ్డికి గుణపాఠంగా తాము ఉమ్మడి జిల్లాలో ఎక్కడెక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో ఆయా ప్రాంతాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరిపినట్లు చెప్పారు. యాదాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని, భువనగిరి నూతన కలెక్టరేట్, నల్లగొండ మెడికల్ కళాశాల, దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, సూర్యాపేట మిషన్ భగీరథ వద్ద వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. ఇది చూసైన కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఎం చేశామో తెలుసుకుంటుందన్నారు. కేసీఆర్ ఆనవాలు చెరిపేయడం ఎవరి తరం కాదన్నారు. తమకేదో మేలు చేస్తారని ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తే వారి ఆశలను ప్రభుత్వం వమ్ము చేసిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న తెలంగాణను మళ్లీ సమైక్యాంధ్ర పాలకుల వద్దకు తీసుకు పోతున్నదని, వారి అడుగుజాడల్లో నడుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాలను ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, బొర్రా సుధాకర్, నిరంజన్ వలీ, మాలే శరణ్యారెడ్డి, కొండూరు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీంపాషా, మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన ఖాయం

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 17 : తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని డబుల్ బెడ్రూం కాలనీ వద్ద మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్, టీవీఎన్.రెడ్డి, గాజుల ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ సుభాశ్, వీరమోని అంజిగౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్/నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 : తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత మాజీ సీఎం కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నకిరేకల్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో, నార్కట్‌పల్లి బస్టాండ్ ఆవరణలో భారీ కేక్‌ను కట్ చేసి కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏండ్ల సుదీర్ఘ ఉద్యమం నిర్వహించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసి తెలంగాణ జాతిపితగా నిలిచారన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ఆయన పదేండ్ల పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చారన్నారు. అంతకు ముందు ర్యాలీగా వెళ్లి వంద పడకల ఆస్పత్రి వద్ద మొక్కలు నాటారు. నకిరేకల్ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్, బొప్పని స్వర్ణలత, కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సోమ యాదగిరి, పల్లె విజయ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, నోముల కేశవరాజు, జంగయ్య, గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, పెండెం నదానందం, పరమేశ్, వీరయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు యానాల అశోక్ రెడ్డి, మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, కొండూరు శంకర్, దోసపాటి విష్ణు, బద్దం రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీబీటీ వ్యాక్సిన్‌తో టీబీని ముందుగా కనిపెట్టొచ్చు

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీతావాణి

త్రిపురారం, ఫిబ్రవరి 17: సీబీటీ వ్యాక్సిన్ ఇస్తే టీబీ బ్యాక్టీరియా మన శరీరంలో ఉంటే దద్దుర్లు వస్తాయని, దాని ద్వారా టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించవచ్చని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీతావాణి అన్నారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో ఆశ వర్కర్లు, హెల్త్ సిబ్బందికి సీబీటీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించి హెల్త్ సిబ్బంది ఉచితంగా వైద్యం అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రమావత్ శంకర్, సీహెచ్‌ఓ వెంకటయ్య, సూపర్‌వైజర్ నాగిరెడ్డి, వెంకన్న, గోపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, BASANI ESWARYA YUGENDRA KUMAR, S/o. Basani Sailu Eswarya (Old Name) R/o. H.No.6-3-579, Gandhinagar, Near Yadava Sangam, Nalgonda Town & District, Telangana State, I have changed my name as BASANI YUGENDHAR KUMAR S/o.Basani Eswaraiah. (New Name).

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	చౌటుప్పల్ : 9182777638

తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్

జిల్లా వ్యాప్తంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు

నల్లగొండ రూరల్ : మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు

త్రిపురారం : కేసీఆర్ జన్మదినం సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుర్రంపోడు :చామలేడు శివాలయంలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

నీలగిరి, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గత పదేండ్ల పాలనలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, నాయకులు నారగోని నర్సింహ, మైనం యుగేంధర్, చామకూరి లింగస్వామి, తిరుమల సైదులు, నరేశ్, శంకర్, లింగస్వామి, రమేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని చెర్వుగట్టు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి తన సతీమణితో కలిసి ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిట్యాల : పట్టణ కేంద్రంలోని ఆలయాల్లో బీఆర్ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. గుండ్రాంపల్లిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, పార్టీ పట్టణాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు. గుండ్రాంపల్లిలో రాచకొండ కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహ, నాయకులు, పెద్దకాపర్తిలో మాజీ సర్పంచ్ మర్రి జలందర్‌రెడ్డి, ముద్దసాని రమణారెడ్డి, పొట్లపల్లి చిన్నస్వామి, బాలగోని రాజు నాయకులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో గురజాల-మానాయికుంట బ్రిడ్జిపై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, మామిడి సర్వయ్య, అక్కెనపెల్లి శ్రీరాములు, దుబ్బ వెంకన్న, దాసరి వెంకన్న పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, వృద్ధులు, నిరుపేదలకు పండ్లు, చీరెలు, కండువాలు పంపిణీ చేశారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, నాయకులు పాల్గొన్నారు.

చండూరు : బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొత్తపాటి సతీశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకన్న, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

మర్రిగూడ : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. యరగండ్లపల్లిలో భారీ కేక్ కట్ చేయగా, మేటిచందాపురంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నర్సింహ, నాయకులు పాల్గొన్నారు.

మర్రిగూడ(నాంపల్లి) : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, నాయకులు పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మందుల సత్యం, పగిళ్ల సతీశ్, ఈద శరత్‌బాబు, మదనబోయిన పరమేశ్, పూల వెంకన్న పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద కేక్ కట్‌చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, నాయకులు పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలో కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గిరమోని శ్రీనివాసులు, పున్న లింగమయ్య, గుర్రం సురేశ్, తండు చంద్రయ్య పాల్గొన్నారు.

చందంపేట : మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గిరిజన మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు లోక్యనాయక్, శంకర్‌నాయక్, సత్యనారాయణగౌడ్, గోసుల శివ, బాలవర్ధిరాజు, నాయకులు పాల్గొన్నారు.

నేరేడుగొమ్ములో పీఏసీఎస్ మాజీ చైర్మన్ బాలయ్య, రాములు, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

మాల్ : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ రాష్ట్ర నాయకుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్యానాయక్ కేక్ కట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సరిత, అంజిరెడ్డి, వల్లపురెడ్డి, నరేందర్‌నాయక్, కృష్ణారెడ్డి, మహేందర్, దామోదర్ పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలం దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య, మాజీ ఎంపీపీ కరీంపాషా, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, రైతు సంఘం మండలాధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కడారి కృష్ణయ్య, బోయపల్లి జానయ్య, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

డిండి : మండల కేంద్రంలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్ అభిమానులు

చందంపేట: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుగొమ్ము : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతపల్లి : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి

పీఏపల్లి : అంగడిపేట స్టేజీ వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మిర్యాలగూడ రూరల్ : బి.అన్నారంలో కేవీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం

మాడ్గులపల్లి : తోపుచర్ల గ్రామంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

చండూరు : పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

మర్రిగూడ : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

నాంపల్లి : మండల కేంద్రంలో కేసీఆర్ బర్త్‌డే కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునుగోడు : అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టుప్పల్ : కేక్ కట్ చేస్తుస్తున్న మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ గీతాశ్రీనివాస్, నాయకులు

కట్టంగూర్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ జడ్పీటీసీ బలరాములు, బీఆర్ఎస్ నాయకులు

శాలిగౌరారం : గురజాల-మానాయికుంట బ్రిడ్జిపై కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

చిట్యాల : గుండ్రాంపల్లిలో మొక్క నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ సిటీ : దర్వేశిపురం ఆలయం వద్ద కేక్ కట్ చేస్తున్న కనగల్ మండల నాయకులు

నిడమనూరు : ముప్పారంలో మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిప్పర్తి : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కొండూరు రమేశ్ తదితరులు

తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య

తెలంగాణ ప్రజల తలరాత మార్చిన కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, ఫిబ్రవరి 17 : పోరాడి తెలంగాణ సాధించడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణ ప్రజల తలరాతలు మార్చిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం హాలియాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి నోముల భగత్ కూడా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించడంతో పాటు రాష్ట్రాన్ని పదేండ్ల పాటు పాలించి రాష్ట్ర స్థితిగతులను మార్చి రాష్ట్ర అభివృద్ధి ప్రదాత అయ్యారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటి సత్యపాల్, పిడగం నాగయ్య, నాగులవంచ తిరుపతిరావు, పగిళ్ల సైదులు, పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.



హాలియాలో మొక్క నాటుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

తెలంగాణ అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే

మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు కేక్ తినిపిస్తున్న విజయసింహారెడ్డి, నాయకులు

మిర్యాలగూడ/వేములపల్లి, ఫిబ్రవరి 17: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల పాటు పాలించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, వేములపల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఇలియాస్‌ఖాన్, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షం, రఘుమారెడ్డి, సాధినేని శ్రీనివాస్‌రావు, షహనాజ్‌బేగం, భీమ్లా నాయక్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, మాజిద్ పాల్గొన్నారు. వేములపల్లిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేశ్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి కేసీఆర్ : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

గుర్రంపోడు/నందికొండ, ఫిబ్రవరి 17: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం గుర్రంపోడు, నాగార్జునసాగర్‌లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటి మాట్లాడారు. పదేండ్ల పాటు రాష్ట్రంలోని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచులు పోలే రాములమ్మా రామచంద్రం, మారం గోపాల్‌రెడ్డి, వాడపల్లి రంగమ్మా చంద్రమౌళి, కన్నెబోయిన అంజయ్య, మాజీ ఎంపీటీసీ నల్ల మంగమ్మా శ్రీరాములు, నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలంలో కేక్ కట్ చేశారు. చామలేడు గ్రామ శివాలయంలో మొక్కలు నాటారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

నందికొండ : నాగార్జునసాగర్‌లో నిర్వహించి మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొని కేక్‌కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గుర్రంపోడ్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి